# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 23, జనవరి 2026




# ఆదివాసీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

✦ కేస్లాపూర్ జాతరలో నాగోబా దర్బార్

✦ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

ఆదిలాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:

జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రసిద్ధ నాగోబా జాతర సందర్భంగా నిర్వహించిన నాగోబా దర్బార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగోబా దేవతను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, ఎస్పీ అఖిల్ మహాజన్, మేస్రం వంశీయులు మంత్రికి సాదర స్వాగతం పలికారు. మేస్త్రం వంశీయులు, అధికారులు మంత్రిని శాలువాలతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందించారు.

నాగోబా జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీ అనంతరం నిర్వహించిన నాగోబా దర్బార్లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, నాగోబా జాతర భారతదేశంలో ఆదివాసీలు నిర్వహించే పండుగల్లో రెండవ అతిపెద్ద జాతర అని పేర్కొన్నారు. ఈ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, మిగతా 2లో..



# బడ్జెట్ పెట్టేటప్పుడు ప్రతి అంశం ఉండేలా చూస్తున్నా..

✶ పాదయాత్ర సమయంలో నేను చూసిన మనిషి, ఊరును మరచిపోలేదు

✶ ఆసిఫాబాద్ జిల్లా మోడీ (ఝురి) గ్రామ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



కెరమెరి, జనవరి 22, ప్రభాతవార్త :

బడ్జెట్ పెట్టే సమయంలో తాను పాదయాత్రలో చూసిన, విన్న ప్రజల కష్టాలు తీరేలా ప్రతి అంశాన్ని చూసి పెడుతున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆసిఫాబాద్ జిల్లా మోడీ జూరి గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు పాదయాత్ర సందర్భంగా మోడీ జురి గ్రామానికి చేరుకున్నాను. ఆరోజు ఉగాది పండుగ మూడు రోజులపాటు ఇక్కడే ఉన్నాను. ఏరువాక సందర్భంగా వెంకట్రావు పొలంలో అరకదున్నాను. ఎద్దులకు బెల్లం కొబ్బరి తినిపించాను. ఆ తర్వాత లక్ష్మణరావు పటేల్ ఇంట్లో అందరం కలిసి గుగ్గిల్లి తిన్నాం ఆ తర్వాత భోజనం చేశామని గుర్తు చేసుకున్నారు. తాను పాదయాత్ర చేసిన గ్రామాలు, మనుషులు, సమస్యలు ఏ ఒక్కటి మర్చిపోలేదని తెలిపారు. అందులో భాగంగానే మహిళలు ప్రయాణానికి ఇబ్బందులు పడొద్దని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని తీసుకువచ్చాం, ప్రతి వారంలో రెండు రోజులు విద్యుత్ అధికారులు పొలం బాట ప్రజా బాట పేరిట విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. నేను ఆనాడు చూసిన పిల్లలు వారే కదా మన మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయాలి

● బాల్క సుమన్ ● కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపు

నస్పూర్, జనవరి 22, ప్రభాతవార్త

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పిలుపునిచ్చారు. గురువారం నస్పూర్ లోని పార్టీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇటీవల మిగతా 2లో..





## సింగరేణిని ఏటీఎంగా వాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

✦ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

✦ శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట బీజేపీ భారీ ధర్నా

నస్పూర్, జనవరి 22, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఏటీఎంగా వాడుకుంటూ, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు కట్టబెడుతూ సంస్థను దోచుకుంటోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆరోపించారు. గురువారం శ్రీరాంపూర్ మిగతా 2లో..

## భూములకు సరైన పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్

➡ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తాండూర్, జనవరి 22, ప్రభాతవార్త :

వ్యవసాయ భూములకు సంబంధించిన సరైన పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ సర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని, మిగతా 2లో..



## భూములకు సరైన పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్

(మొదటిపేజీ తరువాయి)

భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీలింగ్, ఇనాం, లావుని పట్టాలు, 38 ఈ, పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభజించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాలలో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల విస్తరణలో పోతున్న భూములకు పరిహారం అందించడంలో అసలు పట్టాదారులు, అనుభవదారుల విషయంలో సమస్యలు ఏర్పడి పరిహారం జారీలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అందిన దరఖాస్తులలో అర్హులను రికార్డులను సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ పొందుపరచడంతో, భూముల నమోదు విషయంలో పొరపాట్లు తలెత్తినట్లయితే సదరు దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సులో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్ శ్రీనివాస్, ఎంఈఓ దుర్గం శ్రీనివాస్, మాదారం ఎస్సై సౌజన్య, ఏవో సుష్మ, ద్వారకాపూర్, తాండూర్ సర్పంచులు మాసాడి తిరుపతి, ముడిమడుగుల సురేష్,నాయకులు గట్టు మురళీధర్ రావు, ఎండి ఈసా సిరంగి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని ఏటీఎంగా వాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

జీఎం కార్యాలయం ఎదుట బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన అనంతరం ఏరియా ఎస్ఓటు జి.ఎం ఎన్. సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు నాయకులు ఆర్.కే 5 కాలనీలోని సింగరేణి క్వార్టర్లను పరిశీలించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. క్వార్టర్ల మరమ్మతులు చేపట్టాలని, సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికులకు రెండు గుంటల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లిస్తోందని, కార్మికుల మౌలిక వసతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా జిల్లాకు వస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పి. కమలాకర్ రావు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి జయరాం, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి మొగిలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వీర్ల సదానందం, సామ్రాజ రమేష్, మాలోత్ జ్యోతి, శ్రీరాంపూర్, నస్పూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్, కుర్ర చక్రవర్తి, నాయకులు కొనవేని సదయ్య, భద్ర శ్రీకాంత్, మద్ది సుమన్, బోర్ల చిరంజీవి, జీవి ఆనంద్ కృష్ణ, పానుగంటి మధు, పాషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకపోయినా బీఆర్ఎస్ మద్దతుదారులు 41 శాతం స్థానాల్లో గెలిచి సత్తా చాటారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీ అరాచకాలను ఇంటింటికి వివరించాలని సూచించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే, కాంగ్రెస్ ఎగవేసిన హామీలపై బాకీ కార్డులను ప్రజలకు అందజేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసి ప్రతిపక్షాలు, విలేకరులపై అక్రమ కేసులు బనాయిస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి గులాబీ జెండా సత్తా చాటాలని కోరారు. ఈ సమావేశంలో నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, నాయకులు నడిపెల్లి విజిత్ రావు, మూల రాజిరెడ్డి, డాక్టర్ రాజారమేష్, అత్తి సరోజ, నల్మాస్ కాంతయ్య, పల్లె భూమేష్, గోగుల రవీందర్రెడ్డి, 4మున్సిపాలిటీలు, మంచిర్యాల కార్పొరేషన్ కు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మాలి సంఘం నూతన కమిటీలు ఏర్పాటు

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మాలి సంక్షేమ సంఘం, మాలి యువజన సంఘం నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మాలి సంఘం రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను పూర్తిచేశారు.మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా నీకోడే సందీప్, ప్రధాన కార్యదర్శిగా ఠాక్రే బాపురావ్‌ను ఎంపిక చేయగా, మాలి యువజన సంఘం యూత్ అధ్యక్షుడిగా జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా గుర్లే విలాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాలి సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# బడ్జెట్ పెట్టేటప్పుడు ప్రతి అంశం ఉండేలా చూస్తున్నా..

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తు అనుకున్న అందుకే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు ప్రపంచ స్థాయి లో మన పిల్లలు పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో మాదిరిగా ఐటీడీఏ లను బలోపేతం చేసేందుకు ఎస్టీ సబ్ ప్లాన్ కింద 17 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మహిళలు బట్టలు కొనుగోలుకు పడే ఇబ్బందులను గుర్తించి నాణ్యమైన చీరలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. దొడ్డు బియ్యం పురుగులతో ఉన్నాయని ఆనాడు సమస్య వివరించగా ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. ఇవన్నీ కూడా ఆనాడు ప్రజలు చెప్పిన సమస్యలకు సమాధానాలు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మోడీ సర్పంచ్ ఆత్రం లక్ష్మణరావు ఎమ్మెల్సీ దండే. విట్టల్ జిల్లా కలెక్టర్ కె హరిత అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి జిల్లా ఎస్పీ నికిత పంత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జ్ అజ్మీర శ్యాం నాయక్ తాసిల్దార్ సంతోష్ తదితరులున్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ బోనాల జాతర

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని కర్జవెల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర బోనాల పండుగ భక్తుల ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. జాతర సందర్భంగా అమ్మవార్లకు పూజారులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకొని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, డప్పుల చప్పుళ్లు, భక్తి గీతాలతో గ్రామమంతా జాతర సందడితో మార్మోగింది. సమ్మక్క సారలమ్మలకు కుంకుమ పూజలు, దీపారాధనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సమేతంగా హాజరైన భక్తులు మొక్కులు తీర్చుకొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. గ్రామం సుభిక్షంగా, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. జాతర సందర్భంగా గ్రామం పండగ కళను సంతరించుకుంది.

## ఆదివాసీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆదివాసీలు, ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి, సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లునాగోబా దేవాలయ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనతో పాటు ఆలయ పరిసరాల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించనున్నట్లు తెలిపారు. నాగోబా చరిత్ర, విశిష్టత, సాంప్రదాయాలను మంత్రి వివరించారు.ఆలయ సిబ్బందికి ప్రభుత్వ వేతనాలుధూప, దీప, నైవేద్యం పథకం కింద నాగోబా ఆలయంలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరఫున వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయంలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గిరిజన సంప్రదాయ దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందన్నారు.1942 నుంచే కొనసాగుతున్న దర్బార్ - సమస్యల పరిష్కారమే ఉద్దేశ్యం 1942 నుంచి కొనసాగుతున్న నాగోబా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యం ఆదివాసీల అర్జీల పరిష్కారమేనని మంత్రి స్పష్టం చేశారు. అటవీ భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అటవీ ప్రాంతాలు రహదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే రూ. 13 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, పోడు భూముల సర్వే వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదివాసీ తెగల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 16,405 ఇండ్లు మంజూరు చేశామని, ఇందుకోసం రూ. 156 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. పీవీటీజీ కుటుంబాలకు ప్రత్యేకంగా 639 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఆదివాసీ కనకరాజు కు పద్మశ్రీ లభించింది అని తెలిపారు. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెందూర్ శాంతాబాయికి ఆహ్వానం లభించిందని వివరించారు. ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు, ఆర్ఓఎఫ్ఆర్ (ళివీనీళి) పట్టాల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం వంటి సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తండాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అనంతరం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను గిరిజనులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు. అలాగే అటవీశాఖకు సంబంధించి పాటల సీడిని మంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు దర్బార్లో గిరిజన, ఆదివాసి చిన్నారులు చేసిన నృత్యాలు, భద్రాచలం, మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన ఆదివాసిల సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, పోలీస్ శాఖ అధికారులు, సర్పంచ్ మెస్రం తుకారం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మేస్రం వంశీయులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో విద్యుత్ ఉపకేంద్రంకు శంకుస్థాపన

**లింగాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలో గురువారం రోజున ఉప ముఖ్యమంత్రి కార్యక్రములో భాగంగా లింగాపూర్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 కె.వి ను 3.99 కోట్లు వ్యయంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్థానిక ఎం ఎల్ ఏ కోవలక్ష్మి ౣ, లింగాపూర్ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ను శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నా రు. దీంతో విద్యుత్ అంతరాయం కు తెరపడనుంది. లింగాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## విద్యుత్ సమస్యలని పరిష్కరించాలి

**పెంచికల్‌పేట్, జనవరి 22, ప్రభాతవార్త :**



మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో నూతన కరెంట్ లైన్ పోల్స్ ఏర్పాటు, వంగిపోయిన పోల్స్ సరిచేయడం, కిందకు వేలాడుతున్న వైర్ల కారణంగా తలెత్తుతున్న ప్రమాదలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామసభలో తీర్మానం చేశారు. ఈ మేరకు గురువారం గ్రామ సర్పంచ్ షేక్ ఉస్మాన్ విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ కిషన్ కు గ్రామ సభ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాల అవకాశాలు ఉన్నాయని లైన్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సర్వే నిర్వహించి, పరిష్కరిస్తామని లైన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## వివేక్ వెంకటస్వామిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### - డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి

**రామకృష్ణపూర్, ప్రభాతవార్త**



మంత్రి వివేక్ వెంకట స్వామి పై చేసిన సత్య దూరమైన అనుచిత వ్యాఖ్యలను డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులతో కలిసి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నిధులు తీసుకొచ్చి చెన్నూరు నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దున్నట్లు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినము అని గొప్పలు చెప్పుకునే నాయకులు ఒక ఎకరాకు కూడా నీళ్లు అందించ లేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో చెన్నూరు నియోజకవర్గంలో వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినప్పుడు అప్పటి బిఆర్ఎస్ ఎం.ఎల్.ఏ ఎక్కడ పోయాడని ప్రశ్నించారు.కాళేశ్వరం బ్యాక్ వాటర్ ముంపు బాధితులకు నష్టపరిహారం ఇప్పించిన ఘనత మంత్రి వివేక్ వెంకటస్వామి కి దక్కుతుందని అన్నారు. మరో సారి మంత్రి వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబందించి టికెట్లు ఆశిస్తున్న వారు దరఖాస్తు చేసుకున్నారని, అధిష్టానం సీట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. సీట్ల కోసం ఎవరికీ బహుమతులు ఇవ్వరాదని ఆశావాహులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, పనాస రాజు, ఒడ్నాల శ్రీనివాస్, గోపు రాజం, యాకుబ్ అలీ, గోపతి బానేష్, బొద్దుల సతీష్, గంగారపు సత్యపాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకారణల కోసం దరఖాస్తుల స్వీకరణ

**సారంగాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

మండలంలోని దివ్యాంగులు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి నిర్మల్ జిల్లాలో మంజూరు అయిన దివ్యంగుల ఉపకారణాలకోసం అర్హులైన దివ్యంగులు దరఖాస్తులు చేసుకోవాలని స్పందన దివ్యాంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ గురువారం తెలిపారు. మన నిర్మల్ జిల్లాకు కేటాయించిన ఉపకారణాలు మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు 9, హై బ్రిడ్ విల్ చైర్లు 2, ల్యాప్ టపులు 7 ట్యాబ్‌లు 9, ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి 30వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అయన అన్నారు. మరిన్ని వివరాలకు నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎఫ్ 17 ఉన్న సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



## వన్యప్రాణుల గణనను తనిఖీ చేసిన జిల్లా అధికారి

**సారంగాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

మండలంలోని కౌట్ల(బి) బీట్, సారంగాపూర్ సెక్షన్ పరిధిలో వన్యప్రాణుల గణనను తనిఖీ చేసిన జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖ్దేవ్ బోబడే ఈ సందర్భంగా ఈ సంవత్సరం మొబైల్ యాప్‌లో చేపడుతున్నటువంటి వన్యప్రాణుల గణనను ఆయన స్వయంగా పరిశీలించి నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు. వన్యప్రాణుల సంరక్షణలో గణన కీలక పాత్ర పోషిస్తుందని, ఖచ్చితమైన డేటా ద్వారా సంరక్షణ చర్యలు పటిష్ట పరచడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిబ్బంది ఏ విధంగా నమోదు చేస్తున్నారో క్షేత్రస్థాయిలో జిల్లా అటవీ అధికారి తనిఖీ చేశారు. వీరితోపాటు రామకృష్ణారావు అటవీ క్షేత్రాధికారి, నిర్మల్, మొహమ్మద్ నజీర్ ఖాన్, ఉప అటవీ క్షేత్రాధికారి, సారంగాపూర్ వెన్నెల, బీట్ కౌట్ల అధికారి ఉన్నారు.



## పాఠశాలకు సౌండ్ సిస్టంను అందించిన సర్పంచ్

**లక్ష్మణచందా, జనవరి 21, ప్రభాతవార్త:**

మండలంలోని తిరుపెల్లి గ్రామంలోని సర్పంచ్ గిరిజా రవి ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠశాల అవసరాలకు ఉపయోగపడుతుందని, పిల్లలకు విద్య తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల రెగ్యులర్ గా వస్తారని తెలిపారు. వారిలో ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయుల ప్రోత్సహిస్తారని తెలిపారు. సౌండ్ సిస్టం అందించినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, సర్పంచ్‌కు కృతజ్ఞతతో శాలువా కప్పి సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రవీణ్, బిజెపి మండల అధ్యక్షులు చిన్నయ్య, సురేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**జన్నారం, జనవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని వివిధ క్రీడలలో కలిగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జెడ్ పి ఎస్ ఎస్ బాలుర పాఠశాలలో శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని పొనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాహుల్ వెల్లడించారు. ఈ క్రీడా పోటీలో ఆసక్తిగల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రతిభను నిరూపించుకున్న క్రీడాకారులకు భవిష్యత్తులో జిల్లా స్థాయి టోర్నమెంట్లలో పాల్గొనడానికి ప్రాముఖ్యం ఉంటుందని అన్నారు.

# సింగరేణి టెండర్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి - ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపు.. ఓబీ కంపెనీల్లో పెచ్చుమీరిన అవినీతి**

**నస్పూర్, జనవరి 22, ప్రభాతవార్త**

సింగరేణిలో గత మూడేళ్లుగా జరిగిన అన్ని టెండర్లపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె న్యూటెక్ గనిపై పిట్ సెక్రటరీ పెరిక సదానందం అధ్యక్షతన నిర్వహించిన కార్మికుల ముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రిలో జరిగిన 17వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రభుత్వాలు, యూనియన్లు మారినా కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఓబీ కంపెనీల్లో జరుగుతున్న అవకతవకల వల్ల అవినీతి పెరిగిపోయి, టెండర్లు రద్దు చేసే స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోవడం వల్ల సంస్థ ప్రతిష్ట దెబ్బతింటోందని మండిపడ్డారు. రిటైర్మెంట్ తర్వాత అధికారులు ప్రైవేట్ కంపెనీల్లో చేరడం వల్ల సింగరేణి రహస్యాలు బయటకు వెళ్తున్నాయని, దీనిపై యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం నైని బ్లాక్ మాత్రమే కాకుండా, గత మూడేళ్ల టెండర్లన్నింటినీ విచారించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నూతన లేబర్ కోడ్‌ల వల్ల బొగ్గు గని కార్మికుల వేజ్ బోర్డుకు, సీఎంపీఎఫ్ నిధులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. లేబర్ కోడ్‌లను



మాట్లాడుతున్న సిఐటియు నేత తుమ్మల రాజారెడ్డి

వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టబోయే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న సొంతింటి కల పోరాటానికి ఆకర్షితులై పోలు సంపత్, నునేటి శ్రీనివాస్ యూనియన్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, బోడకుంట శంకర్, శ్రీపతి బానేస్, వెంకట్ రెడ్డి, జోర్క వెంకటేష్, అల్వాల అభిలాష్, శెట్టిపల్లి తిరుపతి, అశోక్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం గుడిపేట గ్రామ కమిటీ ఎన్నిక

**హాజీపూర్, జనవరి 22, ప్రభాతవార్త**

మున్నూరు కాపు సంఘం గుడిపేట గ్రామ కమిటీ ఎన్నికలు గురువారం గ్రామంలో సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం కుంచె ప్రభాకర్‌ను సంఘం అధ్యక్షులుగా, దర్ని రాంబాబును ఉపాధ్యక్షులుగా నియమించారు. నారిశెట్టి సంతోష్‌ను కోశాధికారిగా, సింధం భరత్‌ను జనరల్ సెక్రటరీగా, మరిశెట్టి సంతోష్‌ను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. బయ్య శంకరయ్య, మల్క మెహన్, పట్నం భీమయ్య, ఎల్క తిరుపతిలను సలహాదారులుగా ఎంపిక చేయగా, కాశీ తిరుపును ప్రచారకర్తగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధికి సంఘం తరఫున సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.



## జూనియర్ కళాశాలను సందర్శించిన డిఐఈఓ

**నేరడిగొండ, జనవరి 22, ప్రభాతవార్త:**

నేరడిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ సందర్శించారు. విద్యార్థుల ఆంగ్ల ప్రాక్టికల్ పరీక్షలను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థుల హాజరుశాతాన్ని అధ్యాపకులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా పరీక్షలు రాయడానికి తగిన సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షబానా, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు భూముల రీసర్వేపై అవగాహన సదస్సులో పాల్గొనాలి

**వేమనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

రైతులు భూముల రీసర్వే అవగాహనలో పాల్గొని సమస్యలకు పరిష్కారం పొందాలని తహసీల్దార్ సాయిబాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు భూములు శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు రైతులకు భూముల రీ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున కొత్తపల్లి గ్రామ శివారులో భూములు కలిగిన రైతులు ఇట్టి అవగాహన సదస్సులో పాల్గొనాలని తహసీల్దార్ కోరారు.

## తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

**వేమనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**



వేమనపల్లి తహసీల్దార్‌గా బి.సాయిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన సాయిబాబు కలెక్టరేట్‌కి బదిలీ కాగా నాయబ్ తహసీల్దార్ సాయికృష్ణకు తహసీల్దార్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మళ్ళీ తిరిగి వేమనపల్లి మండల తహసీల్దార్‌గా సాయిబాబుకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది తహసీల్దార్ కి స్వాగతం పలికారు. వీరిలో నాయబ్ తహసీల్దార్ సాయి కృష్ణ, ఆర్ఐ ఖాళిక్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పేరం శ్రీనివాస్

**జన్నారం, జనవరి 22, ప్రభాతవార్త**

జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కామన్‌పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నాడు జన్నారం మండల కేంద్రంలో మొదటి విడత సర్పంచ్ ఎలక్షన్లలో గెలుపొందిన 29 గ్రామాల సర్పంచులందరూ సమావేశమై కామన్‌పల్లి నుంచి ఒకే కుటుంబం నుంచి వరుసగా మూడోసారి సర్పంచిగా ఎన్నికైన పేరం శ్రీనివాసులును మండల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ముగ్గురు ఉపాధ్యక్షులను ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శిలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వాసాల నరేష్, ఉపాధ్యక్షులుగా నూతి రామయ్య, జిల్లపల్లి గోపాల్, సుతారి సుమలతలను, సంయుక్త కార్యదర్శిగా రామటెంకి శంకరును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తానని, గ్రామ సర్పంచులకు, వార్డు మెంబర్లకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.



# కాంగ్రెస్ జెండా పట్టని రత్నం లక్ష్మికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారు

**- సీనియర్ కాంగ్రెస్ నేత దుర్గం గోపాల్ ఎద్దేవ**



**బెల్లంపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

ఏనాడు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎమ్మెల్యే ఇవ్వడంఅప్రజాస్వామికమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుర్గం గోపాల్ పేర్కొన్నారు. గురువారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి ఉద్యమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తిని పోలీస్ కేసులో గురైన సీనియర్ నాయకులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ విస్మరించి కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తల్లి రత్నం లక్ష్మికి ఒకే ఇంట్లో రెండు పదవులు ఎలా ఇచ్చారని, ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మిగిలిపోయి ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పదవిని కూడా రత్నం ప్రదీప్ తండ్రికి ఇవ్వాలని దుర్గం గోపాల్ ఎమ్మెల్యేకు సూచించారు. ఎమ్మెల్యే చుట్టూ ఉండే కొంతమంది నాయకుల మాటలు నమ్మి ఈ పదవిని 25 లక్షల రూపాయలకు రత్నం ప్రదీప్ ఈ పదవిని కొనుగోలు చేశారని దుర్గం గోపాల్ ఆరోపించారు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని ఆశించిన సీనియర్ నాయకులు చిలుముల శంకర్, ముడిమడుగుల మహేందర్, మాజీ ఎంపీటీసీ దుర్గం లక్ష్మి, జుమ్మిడి బానయ్య, జమ్మికుంట విజయ్ కుమార్, పోచంపల్లి హరీష్ ఇతర సీనియర్ నాయకుల్లో ఎవరు ఎమ్మెల్యేకు కనబడలేదా అని ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. రత్నం లక్ష్మికి ఇచ్చిన పదవిని వెంటనే తొలగించి ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే గడ్డం వినోద్ పునఃపరిశీలన చేయాలని అర్హులైన వారు పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ నాయకుల్లో ఎవరికో, ఒకరికి ఈ పదవిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఉహన నాయకుల మాటలు నమ్మి పార్టీ కోసం కష్టపడ్డ వారిని మరచిపోతే మున్సిపల్ ఎన్నికల్లో అలానే వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బెల్లంపల్లి నియోజకవర్గంలో 30 ఏళ్లు వెనక్కి పోతుందని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించాలని గోపాల్ సూచించారు. కాసిపేట మండలంలో డిఎంఎఫ్టి నిధులు రూపాయలు 10 కోట్లతో చేపట్టిన పనుల్లో పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఐదు నుంచి పది శాతం పర్సంటేజీలు తీసుకుంటూ నేడు ఆర్థికంగా బలపడ్డాడని గోపాల్ ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లి నియోజకవర్గంలో దళితులను మూడు విభాగాలుగా చేసి డబ్బు ఉన్నోళ్లు, డబ్బు లేని వాళ్ళు సంపన్నులుగా విభజించారని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి పనిచేయని రత్నం ప్రదీప్ కు కారు, లక్షల రూపాయల డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని దుర్గం గోపాల్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ రత్నం ప్రదీప్‌కు రూ.3 కోట్లు ఎన్నికల్లో ఖర్చు చేయాలని ఇస్తే రూ. 1.50కోట్లు ఖర్చుచేసి మిగతా రూ. 1.50 కోట్లు 22 మంది సర్పంచ్ లకు గాను 22 మంది లో ప్రేమ్ సాగర్ రావు గ్రూప్ నేత సత్య పాల్ రావు కు చెందిన వారు. 10 మంది గెలిచారాని, 2 బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుందని, మరొకటి స్వతంత్ర అభ్యర్థి గెలుచుకున్నారని, మిగతా 9 సర్పంచులుగా కాంగ్రెస్ పార్టీకి చేందిన వారి స్వంత ఇమేజ్‌తో గెలిచారాని గోపాల్ స్పష్టం చేశారు. రత్నం ప్రదీప్ నివసించే కాశీపేట గ్రామపంచాయతీలో భూక్య నీల స్వంతంగా డబ్బులు ఖర్చు పెట్టుకొని ఆమెనె గెలిచిందని, ఆయన నివసిస్తున్న ఇంటి ఏరియాలో వార్డు సభ్యులుగా 12 వార్డుల్లో కేవలం 4 వార్డు సభ్యులను ప్రదీప్ గెలిపించుకున్నారని, అదికూడా రెండు వార్డుల్లో సభ్యులను ప్రదీప్ పెట్టలేదన్నారు. ప్రదీప్ కు ఎంత రాజకీయ చతురత ఉందని ఆమె తల్లికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఇచ్చారో స్పష్టం చేయాలని ఆయన ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు. ఈ విహాయాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాద్ రెడ్డికి పిర్యాదు చేద్దామని ఫోన్ చేస్తే ఆయన ఫోన్‌లో అందుబాటులోకి రావడం లేదన్నారు. మంత్రి తో ఉంటే ఎవరి ఫోన్‌కు స్పందించనని వాట్సాప్‌లో రఘునాద్ రెడ్డి మెసేజ్ పెట్టారని గోపాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జికి, ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయనున్నట్లు దుర్గం గోపాల్ వివరించారు.

## అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన ప్రిన్సిపాల్

**లక్షెట్టిపేట, జనవరి 22, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్‌కి కామర్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు తెలంగాణ కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కళాశాల విద్యా శాఖలో పనిచేస్తున్న అధ్యాపకుల్లో పి.హెచ్.డి కలిగి ఉండి 13 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొన్న వారికి యుజిసి నిబంధనలు అనుసరించి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులను కమీషనర్ ప్రకటించారు. ఈ పదోన్నతి పొందిన వారు ఇకనుండి యుజిసి 13 ఏ స్కేలుకు అర్హత సాధిస్తారు. ఈ సందర్భంగా కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు కలిసి ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్‌ని ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. వారు విద్యారంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మహాత్మా సంతోష్ మాట్లాడుతూ... తనకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించడం సంతోషంగా ఉందని, బోధనా వృత్తి వలన తనకు ఎంతో ఆత్మతృప్తి లభిస్తుందని ప్రతి ఒకరు వృత్తి పట్ల నిబద్ధత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. సంతోష్ కుమార్, అధ్యాపకులు జాడి శంకరయ్య, డా. సురేష్, లైబ్రేరియన్ నాగేశ్వర్, శ్రీనివాస్, సంధ్యారాణి, కవిత, మహేష్, సతీష్, రాజేశం బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, నిషాంత్, సునీత లత, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## నేడు బెల్లంపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

**- స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ మనోజ్**

**బెల్లంపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

నేడు బెల్లంపల్లి పట్టణంలోని శాంతి ఖనిబస్తీ సమీపంలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ ఇతర అధికారులు పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల నిర్మిస్తున్న స్థలాన్ని గురువారం సాయంత్రం సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ ఎల్ కృష్ణ, ఆర్ఐ మురళీధర్ రావులు పరిశీలించారు. టీ జీ డబ్ల్యూ డీ సీ అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్‌ను సబ్ కలెక్టర్ పాఠశాల స్థితిగతులను ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది బెల్లంపల్లికి ఇంటిగ్రేటెడ్ ర్సిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసిన విషయం విధితమే. రూ. 200 కోట్ల ఖర్చుతో 25 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఏడాది కాలంలో ఈ పాఠశాలను నిర్మించనున్నారు. పాఠశాల సుభాష్ నగర్, శాంతిఖని బస్తీల మధ్యలో నిర్మిస్తుండడంతో మరింతగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.



## అగ్ని ప్రమాదాలపై అవగాహన అంటే ప్రాణనష్టాన్ని నివారించవచ్చు

**- జన్నారం ఫైర్ ఆఫీసర్ బి. శ్రీనివాస్**

**జన్నారం,జనవరి 22, ప్రభాతవార్త**

అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయో మనం ఊహించలేము కానీ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మనకు దానిపై అవగాహన కలిగి ఉంటే ప్రాణనష్టాన్ని నివారించవచ్చు అని జన్నారం ఫైర్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రములోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా వెంటనే అగ్నిమాపక సేవలకు ఫోన్ చేయాలని సూచించారు. అలాగే అగ్ని ప్రమాదాలు వివిధ రకాలుగా జరుగుతాయని అందులోని వివిధ రకాల మంటలు గురించి అవి సాధారణ మంటలు కావచ్చు, విద్యుత్ మంటలు కావచ్చు, ద్రవాల మంటలు కావచ్చు వాటిని ఎలా ఆర్పి వేయాలో విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు. అదేవిధంగా ఎక్కువగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని అప్పుడు అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపించారు. ఎల్పిజి గ్యాస్ వినియోగం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు గ్యాస్ లీకేజ్, అలాగే సిలిండర్ను సురక్షితంగా హ్యాండిల్ చేయడం, రెగ్యులేటర్ వినియోగ విధానం అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు చూపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ ఉపాధ్యాయులు విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది వై వినోద్ ఎం మధుకర్ బి ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన డైరెక్టర్

**జైపూర్, జనవరి 22, ప్రభాతవార్త**

సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు గురువారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించి, పనులను పరిశీలించారు. ఎస్టిపిపి జిఎం నరసింహ రావు, పి.సి.ఎస్ అండ్ (ఓ అండ్ ఎం) జి.ఎం. మదన్ మోహన్ పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తిరుమల రావు 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల స్వయంగా పర్యవేక్షించి, అక్కడ నిర్మించబోయే కూలింగ్ టవర్స్ ప్రతిపాదిత ప్రాంతంలో, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ప్రాంతంలో బొగ్గును అన్‌లోడింగ్ చేసే రైల్వే వ్యాగన్ ట్రిప్లర్ (బొగ్గును అన్‌లోడింగ్ చేసే భారీ యంత్రం) నిర్మించబోతున్న ప్రాంతాలలో భూమిపూజ నిర్వహించారు. 800 మెగావాట్ల ప్లాంట్ ప్రస్తుత స్థితిగతులను ప్లాంట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ ప్లానింగ్ డయాగ్రమ్ ద్వారా వివరించారు. స్టోర్స్‌లో మెటీరియల్‌ను భద్రపరిచే త్రీ టైర్ రాకింగ్ సిస్టమ్స్, హెవీ మెటీరియల్ సెక్షన్, లైట్ మెటీరియల్ సెక్షన్‌ను పరిశీలించారు. ప్లాంటు కు కావాల్సిన మెటీరియల్ ను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవలన్నారు. స్టోర్‌లో భద్రతా పరంగా ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్టోర్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఎస్టిపిపి క్రికెట్ లీగ్ 2026 పోటీలను ప్రారంభించారు. క్రీడలు మనిషికి మనసికఉల్లసాన్ని కలిగిస్తాయన్నారు. అంతేకాకుండా ప్లాంటులో అదనంగా నిర్మించబోయే గ్రౌండ్ సోలార్ ప్లాంట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలలో ఎస్టిపిపీ సోలార్ ఏజీఎం శ్రీనివాస్,సివిల్‌క్వాలిటీ ఏ.జి.ఎం నవీన్, సిఅండ్ ఐ డీ.జి.ఎం శివప్రసాద్, వాటర్ సిస్టమ్స్ డీజిఎం జనగామ శ్రీనివాస్, సివిల్ డీజీఎం అజజుల్లా ఖాన్, సివిల్ ఎస్.ఈ రాము,స్టోర్ ఎస్.ఈ శ్యాం సుందర్‌లు పాల్గొన్నారు.






బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి

## బతుకమ్మ చీరల పంపిణీ

**హాజీపూర్, జనవరి 22, ప్రభాతవార్త**

కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను పెద్దంపేట గ్రామంలోని మహిళలకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి మాట్లాడుతూ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నియోజకవర్గం మొత్తం నిర్వహించడం జరుగుతుంది. నియోజకవర్గంలోని పేద ప్రజలకు, ఆపదలో ఉన్న వారికి ఎటువంటి అవసరం ఉన్న దాని తీర్చడంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దంపతులు ముందుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల రోజా, స్వరంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలి

**- కోతులు, కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలి**

**- మున్సిపాలిటీ వార్డ్ అధికారికి కాలనీ వాసుల వినతి**

**లక్షెట్టిపేట, జనవరి 22, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని ఉత్కూర్ 9వ వార్డు కాలనీ వాసులు గురువారం రోజు వార్డులో నెలకొన్న సమస్యలపై మేనేజర్, వార్డ్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ 9వ వార్డు నందు డ్రైనేజీ కాలువల పూడిక తీయకపోవడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉంది. దోమల నివారణకు దోమల మందు స్ప్రే చేయాలి. అదే విధంగా కోతుల, కుక్కల బెడ దచాలా తీవ్రంగా ఉంది. కోతులు ఇండ్ల మీద, ఇండ్లలోకి చేరి కాలనీ వాసులను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. దింతో ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావాలంటే భయపడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్, దాసరి రవి కుమార్, కండ్లే ప్రదీప్, గోరువంతుల ప్రశాంత్, కముటం ప్రణీత్, షాన్ వాస్, దర్శనాల అకిల్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ అధ్యక్షులుగా కుడెల్లి అశోక్ నియామకం

**లక్షెట్టిపేట, జనవరి 22, ప్రభాతవార్త**



మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ నూతన అధ్యక్షులుగా లక్షెట్టిపేటకు చెందిన న్యాయవాది కుడెల్లి అశోక్‌ను నియమిస్తూ మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 21న ప్రవీణ్ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కోర్టుకు వచ్చిన సందర్భంగా ఈ నియామక ఉత్తర్వు లెటర్ ఇచ్చినట్టు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణ పరిధిలో ఉన్న మాదిగ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, అదే విధంగా వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం కృషి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**



విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



సఫారీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

**ఆసిఫాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాలోని లింగాపూర్, కెరమెరి ధనోరా, ఆసిఫాబాద్ మండలం వావుడం, చింతల మానేపల్లి మండలం గూడెం, జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్లు, విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణాలకు సంబంధించి గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి త్రి, పాల్వాయి హరీష్ బాబు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, ఎన్పిడిసిఎల్ సిఎంసి కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అధికార యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా క్షేత్రస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని లింగాపూర్ మండల కేంద్రంలో 3.99 కోట్ల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, కెమెరా మండలం ధనోరా గ్రామంలో 2.30 కోట్ల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఆసిఫాబాద్ మండలం వావుడం గ్రామంలో 2.64 కోట్ల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, చింతల మానేపల్లి మండలం గూడెం గ్రామంలో 2.32 కోట్ల రూపాయలతో 33/11 విద్యుత్ ఉపకేంద్రం, జిల్లా కేంద్రంలో 1 కోటి రూపాయలతో విద్యుత్ సబ్ స్టార్, 1.70 కోట్ల రూపాయలతో సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సఫారీ వాహనాన్ని కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలోని 495 స్వయం సహాయక సంఘాల మహిళలకు 23.47 కోట్ల రూపాయల రుణం చెక్కును అందజేశారు. కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ మోవా లడ్డు స్టాల్ ను పరిశీలించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి. చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఆసిఫాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకున్న బెల్లంపల్లి పోలీసులు

**బెల్లంపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకుని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ హనోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్ది రోజుల క్రితం వరుస దొంగతనాలు చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన నిందితుడు పరారు కావడం జరిగిందన్నారు. అట్టి నిందితుడి ఆచూకీ కోసం వారి గ్రామానికి తమ సిబ్బంది వెళ్లడం జరిగిందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రైసెన్ జిల్లా సాంచి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గుల్‌గాం గ్రామానికి చెందిన రోషన్ అనే నిందితుడి గ్రామానికి సీఐ, ఎస్సైతో పాటు 6 గురు సిబ్బంది అక్కడికి వెళ్లడం జరిగిందన్నారు. అక్కడి గ్రామస్తులు నిందితున్ని పోలీసుల కస్టడీకి ఇవ్వకుండా అడ్డుకోవడం అదేవిధంగా తమ పోలీసులపై దాడికి ప్రయత్నించగా అక్కడి పోలీసు సహాయంతో నిందితుని పట్టుకోవడం జరిగిందన్నారు. దొంగతనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రోషన్‌ను పట్టుకుని అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన సిఐ హానోక్, ఎస్సై కిరణ్ కుమార్, ఎస్సై ప్రసాద్ నెన్నెల్ తో పాటు సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించడం జరిగిందని తెలిపారు.





## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఏరియా జీఎం

**బెల్లంపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

బెల్లంపల్లి ఏరియా గోలేటి, ఖైరిగుర ఓసి వద్ద పలు అభివృద్ధి పనులను జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. గోలేటి టౌన్‌షిప్‌లో ఆధునీకరించిన అధికారుల క్లబ్ ఏసీ హాల్, ఖైరిగుర ఓసి వద్ద ఇటీవలే నిర్మించిన బిటీ రోడ్డు, వట్టి వాగు పై వంతెనల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. సింగరేణి వ్యాప్తంగా మారుమూల ప్రాంతంగా పేరున్న గోలేటిలో ఉద్యోగుల కోసం సౌకర్యాలు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో స్వల్ప కాలంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు మూడు పూర్తి చేసిన పనులను ప్రారంభించడం గర్వకారణం అని, బెల్లంపల్లి ఏరియాలో జీఎం కల్పిస్తున్న సౌకర్యాలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్. తిరుపతి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓటు జిఎం కె. రాజమల్లు, గోలేటి ఓసి పిఓ ఉమాకాంత్, డీజీఎం సివిల్ ఎస్కె మదీనా బాషా, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహేర, సిహెచ్‌పీ హెచ్ఓడి కోటయ్య, వర్క్‌షాప్ ఎస్ఈ జ్ఞానేశ్వర్, పర్సనల్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్ అన్ని విభాగాల హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతలు చెప్పడానికే వచ్చా..



**- గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరిజన వికాసం - విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట, ప్రజల బాట**

**- పివిటిజి గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**జైనూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రావాలని అది వచ్చేవరకు విశ్రమించమని పీపుల్స్ మార్చ్ లో తనతో పాటు అనేకమంది నడిచారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది, అధికారంలోకి రాగానే మళ్లీ రావాలని మీరంతా దీవించి పంపారు, మీరంతా చెప్పినట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మీ సమస్యలు తీరుస్తుంది, మీరు కోరుకున్నట్టే కృతజ్ఞతలు తెలవడానికి తాను వచ్చానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండలం జాంగాం క్రమంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. తెచ్చుకున్న రాష్ట్రంలో స్వేచ్ఛ పోయింది, ఈ ప్రాంత సంపద ఇక్కడి ప్రజలకు చెందాలని ఆనాడు మీరు కోరారు .మీరు కోరిన విధంగానే ప్రజా ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చాం, అభివృద్ధి సంక్షేమ పథకాలకు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పీపుల్ స్మార్ట్స్ పాదయాత్ర లో భాగంగా ఆనాడు ప్రతిరోజు నన్ను కలిసిన వారిని, వారు విజ్ఞప్తి చేసిన సమస్యలను వివరంగా రాసుకున్నాను. బడ్జెట్లో ఆయా అంశాల పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నానని తెలిపారు. 2023 మార్చిలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో గిరిజనులు అటవీ భూముల హక్కులు, సాగు సమస్యలను వివరించారు ప్రజా ప్రభుత్వం వచ్చాక గిరిజనుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వారికోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరా సౌర గిరిజల వికాసం అనే పథకాన్ని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. 20 23 మార్చిలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి పాదయాత్ర ప్రారంభించి ఖమ్మంలో ముగించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సమయంలో ఆయనకు ప్రజలు చేసిన విజ్ఞప్తులు, సమస్యలను ప్రజా ప్రభుత్వం వచ్చాక పెద్ద సంఖ్యలో పరిష్కరించారు. ఈ నేపథ్యంలో నాడు పాదయాత్ర సమయంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు వాటి పరిష్కారం ఇంకా మిగిలిపోయిన సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులు సాగు చేసుకునేందుకు వారికి పట్టాలు ఇచ్చాం, ఆ భూములు సాగు చేసుకునేందుకు విద్యుత్ సరఫరా విషయంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాన్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ పథకంలో ప్రభుత్వమే బోరు వేయించి సోలార్ పవర్ ద్వారా విద్యుత్ సదుపాయం, డ్రిప్పు, ఆర్థికంగా లాభపడేందుకు పామ్ ఆయిల్, అవకాడో వంటి మొక్కలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఈ పథకాన్ని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రారంభించామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాము చెప్పినట్టుగానే ధరణి స్థానంలో భూభారతి కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు.తన పాదయాత్ర సందర్భంగా విద్యుత్ సమస్యలను గిరిజనులు వివరించిన విషయం తనకు గుర్తుందని అదృష్టవశాత్తు ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే తనకు ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు విద్యుత్ శాఖ సైతం అప్పగించారని తెలిపారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు వారానికి రెండు రోజులు పొలం బాట, ప్రజల బాట పడుతున్నారని అధికారులే మీ వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అనారోగ్య సమస్యలు ఎదురైతే ఫోన్ చేయగానే 108 ఎలా వస్తుందో కరెంటు సమస్య ఉన్నవారు 1912 నెంబర్ కు కాల్ చేస్తే విద్యుత్ అధికారులే మీ వద్దకు వచ్చి 24 గంటల్లో ఒక వాహనంలో వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. పివిటిజి గిరిజన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఎంత తొందరగా కట్టుకుంటే అంత ఉపయోగం మీరు ఎంత వేగంగా కట్టుకుంటే అంత వేగంగా ప్రభుత్వం విలువ తెలుస్తుంది అని తెలిపారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతాం అన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాదు మహిళల చేత బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తున్నామని వివరించారు.పాదయాత్ర సమయంలో విద్యా వ్యవస్థ బాగాలేదని విన్నవించారు అంశాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సభ్యులు ఆలోచించి పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నమని తెలిపారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని రాష్ట్రంలో ఒకేసారి వంద పాఠశాలల నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. ఉట్నూరు ఆసిఫాబాద్ రహదారి వెడల్పుకు పాదయాత్ర సమయంలో విజ్ఞప్తి చేశారు మీ అందరి కోరిక మేరకు ఆ పనిని మంజూరు చేసి హామ్ పథకంలో రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలవబోతున్నట్లు తెలిపారు. ఉట్నూరు కరిమెరి రోడ్డు వెడల్పు, అనార్పల్లి వంతెన నిర్మాణం కోసం అడిగారు వాటిని మంజూరు చేసినట్టు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఓజా తెగ తయారు చేసే హస్తకళల వస్తువులను ఉమ్మడి రాష్ట్రంలో ఐటీడీఏ ద్వారా మార్కెటింగ్ చేసేవారు గత పది సంవత్సరాలు పట్టించుకోలేదని విజ్ఞప్తి చేశారు. మీ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం రాగానే మీ వృత్తిని సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ కింద ప్రభుత్వం గుర్తించిందని, చేతి పనిముట్లకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్,ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా ఎస్పి నితిక పంత్ ,డీఎఫ్ఓ నీరజ్ కుమార్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఏ ఎస్ పి చిత్తరంజన్, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీరా శ్యాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితరులు పాల్గొన్నారు.





## హత్యల కన్నా రోడ్డు ప్రమాద మరణాలే ఎక్కువ: ఇన్స్పెక్టర్ శ్రీలత

**- శ్రీరాంపూర్‌లో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు**

**నస్పూర్, జనవరి 22, ప్రభాతవార్త**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ శ్రీలత పిలుపునిచ్చారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం బస్టాండ్ ఏరియా వద్ద రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, సింగరేణి కార్మికులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెను సమస్యగా మారాయని, ప్రధానంగా వాహనదారులు నిబంధనలు పాటించకపోవడమే ఇందుకు కారణమని శ్రీలత పేర్కొన్నారు. సమాజంలో జరిగే హత్యల కన్నా రోడ్డు ప్రమాదాల వల్ల మరణించే వారి సంఖ్య అధికంగా ఉండటం ఆందోళనకరమన్నారు. పోలీసులు, ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాహనదారులు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించి నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టగలమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల వాహనదారుడితో పాటు ఇతరుల ప్రాణాలు కూడా గాలిలో కలుస్తున్నాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, సురక్షిత ప్రయాణంతో ప్రతి ఒక్కరూ ఇళ్లకు క్షేమంగా చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మేకల సంతోష్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా బొమ్మల కొలువు

**తాండూర్, జనవరి 22, ప్రభాతవార్త :**

బెల్లంపల్లి ఏరియా గోలేటి లేడీస్ క్లబ్లో గురువారం బొమ్మల కొలువు వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు.




పల్లెటూరి వాతావరణం తలపించేలా ముగ్గులు, పూరి గుడిసె, ఆలయ నమూనాలను మన సంస్కృతీ ఉట్టిపడేలా ఏర్పాటు చేశారు. వేదికపై ఏడుకొండలు, తిరుమల తిరుపతి దేవస్థానం నమూనా ప్రధాన ఆకర్షణ గా నిలిచింది. అతిథులు వాటిని ఆసక్తిగా తిలకించి పూజలు చేశారు. లేడీస్ క్లబ్ సభ్యుల నృత్యాలు, నాటికలు అందరిని అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ల, అధికారులు సతీమణులు మాలతీ, విజయ, ఉమరాణి, శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.





## నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**తాండూర్, జనవరి 22, ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబంధనాల ప్రకారం సీసీఐ ద్వారా రైతుల నుంచి నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో గల మహేశ్వరి కాటన్ మిల్లును గురువారం కలెక్టర్ సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పత్తిని కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న వంటశాల నిర్మాణ పనులు, మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.



సమావేశంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

## తపస్ జిల్లా అధ్యక్షుడిగా ఆడే శ్రావణ్ కుమార్

**ఆసిఫాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

కొమురం భీం జిల్లా తపస్ అధ్యక్షుడిగా ఆడే శ్రావణ్ కుమార్ ను ఎన్నుకున్నట్లు ఆ కమిటి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు బండి రమేష్ ప్రకటించారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచర్ల మధు వర్మను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ తపస్ ను జిల్లాలో మరింత విస్తరించేలా చూస్తామని వెల్లడించారు. ఈ సమావేశం లో తపస్ సభ్యులు వినయ్, సతీష్, సంతోష్, నగేష్, వెంకటేష్, రాజేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేస్తున్న సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉట్నూర్, జనవరి 22, ప్రభాతవార్త :**

పట్టణంలోని ఉట్నూర్ గ్రామపంచాయతి కార్యాలయంలో సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ చేతుల మీదుగా వార్త క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ జాదవ్ వసంత్‌రావు, ఉప సర్పంచ్ మసరత్ భేగం, ఈ ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలను పరిష్కారం చేయాలి

**- ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కాటం రమేష్**

**ఉట్నూర్, జనవరి 22,ప్రభాతవార్త :**

పట్టణంలోని కేబి కాంప్లెక్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ను అందజేసిన ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కాటం రమేష్. అయన మాట్లాడుతూ ఏజెన్సీ లో దళితులు ఎదురుకుంటున సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. వారితో పాటు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దావుల రమేష్, జిల్లా మహిళా అధ్యాశురాలు కదమన్న రాజమణి,నర్సింగ్ మోరే,కాంబ్లే బాలాజీ నార్నూర్ మండల అధ్యక్షులు కాంతారావు దుర్గే తదితరులు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

# ప్రజాభవన్‌లో భోజనానికి రండి..

**- నేను రెండుసార్లు వచ్చాను, మీరు నాకు భోజనం పెట్టారు నాతో పాదయాత్రలో నడిచారు**

**- గంగుబాయితో ఆవిడ గ్రామంలో ముఖాముఖి నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఉట్నూర్, జనవరి 22, ప్రభాతవార్త :**

సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీఎల్పీ నేతగా నాడు భట్టి విక్రమార్క పీపుల్ స్పాట్స్ పేరిట పాదయాత్ర చేశారు. ఆ క్రమంలో అనేక గ్రామాలు తిరిగారు. గ్రామస్తులతో కూర్చొని మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు, పాదయాత్ర సందర్భంగా ఆయా గ్రామస్తులు భట్టి విక్రమార్కతో అడుగులో అడుగు వేశారు. ప్రజా ప్రభుత్వం వస్తుంది మళ్లీ రావాలని నాడు దీవించి పంపారు. వారి దీవెనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమోదు చేసుకున్న డిప్యూటీ సీఎం వాటిని దాదాపు పరిష్కరించారు. ఈ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు తిరిగి తాను పాదయాత్ర ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా తాను పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం దేవుగూడ గూడెంలో లక్ష్మీబాయి, గంగు భాయ్ తనకు ఆనాడు భోజనం పెట్టడమే కాదు, తనతో పాటు కొన్ని కిలోమీటర్ల మేర నడిచారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తిరిగి ఆ గూడానికి వెళ్లారు. వారందరినీ పిలిచి పక్కన



కూర్చోబెట్టుకుని నాటి ఫోటోలు చూపిస్తూ ఆనాటి విషయాలను గుర్తు చేశారు. తాను కూర్చున్నది, వారు చెప్పిన సమస్యల గురించి ప్రస్తావించారు. ఇళ్ల సమస్య, డ్రైనేజీ వాటర్ సమస్య, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను, విద్యుత్ పరిష్కరించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన గూడెం గ్రామస్తులతో భేటీ అయ్యారు ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, పిఎసిఎస్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోజు పాదయాత్రలో నాకు గంగుబాయి, లక్ష్మీ భాయ్ ఇద్దరు భోజనం పెట్టారు నా చేతిలో చేయి వేసి కొన్ని కిలోమీటర్లు నడిచారు, ప్రభుత్వం వస్తుందని ఆశీర్వదించి పంపారు. వారు ఆశీర్వదించినట్టుగా ప్రజా ప్రభుత్వం వచ్చింది వారిద్దరిని హైదరాబాదులో నేను ఉంటున్న ప్రజాభవన్ కు భోజనానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాను. వారు హైదరాబాద్ కు వచ్చేందుకు, తిరిగి వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్,ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్,జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి,ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ కె.హరిత,జిల్లా ఎస్పి నితిక పంత్ ,డీఎఫ్ఓ నీరజ్ కుమార్ ,అదనపు కలెక్టర్ దీపక్ తివారి,ఏ ఎస్ పి చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించిన భక్తులు

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :**

వనదేవతలు సమ్మక్క-సారలమ్మలకు నిలువెత్తు బంగారం గురువారం భక్తులు సమర్పించుకున్నారు. తమ కోరికలు నెరవేరినందుకు మొక్కులు చెల్లించుకునే భాగంగా భక్తులు నిలువెత్తు బంగారానికి సమానమైన బెల్లాన్ని తూకం వేయించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని కిరాణా, బెల్లం దుకాణాల ఎదుట ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. ముందుగా నిలువెత్తు బెల్లాన్ని తూకం వేసి, అనంతరం దానిని బంగారంగా అమ్మవార్లకు సమర్పించేందుకు భక్తులు తీసుకెళ్లారు.

## మున్నూరు కాపు సంఘం గుడిపేట గ్రామ కమిటీ ఎన్నిక

**హాజీపూర్, జనవరి 22, ప్రభాతవార్త**

మున్నూరు కాపు సంఘం గుడిపేట గ్రామ కమిటీ ఎన్నికలు గురువారం గ్రామంలో సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం కుంచె ప్రభాకర్‌ను సంఘం అధ్యక్షులుగా, దర్ని రాంబాబును ఉపాధ్యక్షులుగా నియమించారు. నారిశెట్టి సంతోష్‌ను కోశాధికారిగా, సింధం భరత్‌ను జనరల్ సెక్రటరీగా, మరిశెట్టి సంతోష్‌ను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. బయ్య శంకరయ్య, మల్క మోహన్, పట్నం భీమయ్య, ఎల్క తిరుపతిలను సలహాదారులుగా ఎంపిక చేయగా, కాశీ తిరుపును ప్రచారకర్తగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధికి సంఘం తరఫున సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## జైపూర్‌లో ఎస్.టి.పి.పి క్రికెట్ లీగ్ 2026 పోటీలు

**జైపూర్, జనవరి 22, ప్రభాతవార్త**

జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గురువారం ఎస్టిపిపి క్రికెట్ లీగ్ 2026 పోటీలను సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథుల కోసం ఏర్పాటు చేసిన నూతన షెడ్డును డైరెక్టర్ తిరుమల రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎస్టిపిపి క్రికెట్ లీగ్ పోటీలను 2014 నుండి నిర్వహిస్తున్నారు. 12వ సీజన్ క్రికెట్ పోటీలు జరుగుతుండగా ఈ పోటీల్లో కంపెనీ ఉద్యోగులతో పాటు ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు, చుట్టుపక్కల ప్లాంట్ ప్రభావిత గ్రామాల యువకులు పాల్గొంటారు. క్రికెట్ గ్రౌండ్ చుట్టూ ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలని, పిల్లలు, మహిళలు కోసం గ్యాలరీలను ఏర్పాటు చేయాలని గ్రౌండ్ లోపల లాన్ ఏర్పాటు చేయాలని డైరెక్టర్‌ను పవర్ ప్లాంట్ అధికారులు డైరెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ సంవత్సరం క్రికెట్ పోటీలను క్రిక్ హీరోస్ యాప్ లో స్కోరును ప్రత్యక్షంగా అందిస్తూ, యూట్యూబ్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేశారు. ఈ సందర్భంగాడైరెక్టర్ తిరుమల రావు మాట్లాడుతూ ఆటలు అనేవి మనిషికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో శ్రమకు, ఒత్తిడికి గురి అవుతారని ఈ ఆటల వలన ఉపశమనం కలుగుతుందని తెలిపారు. క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి చేయడానికి తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్టిపిపి ఛాంపియన్స్ పిఎంపిఎల్ పవర్ స్ట్రైకర్స్ జట్ల మధ్య జరిగిన మొదటి మ్యాచ్ ను డైరెక్టర్ తిరుమల రావు టాస్ వేసి ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్టిపిపి ఛాంపియన్స్ జట్టు 12 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 125 పరుగుల భారీ స్కోరు నమోదు చేయగా, పీఎంపిఎల్ పవర్ స్ట్రైకర్స్ జట్టు 72 పరుగులకే 9 సీట్లు కోల్పోయి పరాజయం పాలైంది. ఛాంపియన్స్ జట్టు తరుపున సునీల్ 53 పరుగులు చేయడమే కాకుండా బౌలింగ్ లోను కీలకమైన నాలుగు వికెట్లు తీసి మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపీ జి.ఎం నరసింహ రావు, జి.ఎం మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, పీ.ఎం.పి.ఎల్ ప్లాంట్ హెడ్ అచల్ కపూర్, ఏ.జీ.ఎం శ్రీనివాస్, ఏ.జీ.ఎం నవీన్, డీ.జి.ఎం శివప్రసాద్, డీ.జీ.ఎం జనగామ శ్రీనివాస్, ఆర్గనైజర్ సుబ్బారావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# జనసంద్రమైన కేస్లాపూర్ నాగోబా జాతర

**- కేస్లాపూర్ నాగోబాను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ఉట్నూర్, జనవరి 22, ప్రభాతవార్త :**

ఆదివాసుల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. కేస్లాపూర్ నాగోబా ఆలయం భక్తులతో జనసంద్రమైంది. కేస్లాపూర్ నాగోబ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నాగోబ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి కి పూజారులు, మెస్రం వంశీయులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో నాగోబ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని మంత్రి ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన కేస్లాపూర్ నాగోబ క్షేత్రం విశిష్టత అపూర్వమని పేర్కొన్నారు. నాగోబ జాతర సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటిడిఏపిఓ యువరాజ్ మర్మట్, అధికారులు, మెస్రం వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.



నాగోబాను దర్శిస్తున్న మంత్రి కొండా సురేఖ

# అచ్చలాపూర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం

**తాండూర్, జనవరి 22 ప్రభాతవార్త :**

మండలంలోని అచ్చలాపూర్ గ్రామంలో గురువారం టిబి ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి డా. సుధాకర్ నాయక్ అండ్ స్తానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఝాన్సీరాణి డా. లక్షి ్మ ప్రసన్న అక్కడ హాజరైన రోగులు, ప్రజలతో మాట్లాడారు. ఆయన క్షయ వ్యాధి నివారణ కై అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. పోస్టర్లని అవగాహనలో భాగంగా విడుదల చేసి ప్రజల ముందు ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు చేశారు. అలాగే తెమడ పరీక్ష కోసం 12 మందికి, ఎక్స్ రే అవసరం ఉన్నవారికి 111మందికి ఇంటికి దగ్గరలోకి పోర్టబుల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఎక్స్ రే తీయడం జరిగింది.ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ స్రవంతి, కార్యదర్శి కల్పన, ఎం.ఎల్.హెచ్.పి ప్రసన్న కుమారి, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, హెల్త్ సూపర్ వైజర్ రమాదేవి,తార, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు ప్రవీణ, స్రవంతి ల్యాబ్ టెక్నీషియన్ హాక్సి, ఎక్రే టెక్నీషియన్ అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

# కోలిండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారుల ఘన విజయం

**- గోల్డ్ మెడల్ సాధించిన బృందాన్ని అభినందించిన మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ**

**మందమర్రి, జనవరి 22, ప్రభాతవార్త**

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ పట్టణంలో డబ్ల్యూసీఎల్ ఆధ్వర్యంలో జనవరి 17న నిర్వహించిన కోలిండియా స్థాయి సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 10 జట్లు పాల్గొనగా, సింగరేణి తరపున మందమర్రి ఏరియా నుంచి పాల్గొన్న కళాకారులు జానపద నృత్య విభాగంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గురువారం రోజున మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గోల్డ్ మెడల్ విజేతలైన కళాకారులను, టీం మేనేజర్‌ను ఘనంగా అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కోలిండియా స్థాయి పోటీల్లో సింగరేణి ప్రతిభను చాటుతూ మరిన్ని పతకాలు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయంలో బృంద సభ్యులు నీలాల శ్రీనివాస్, కె.ఆర్. సంపత్, యు. సాగర్, ఎం. విజయ్, ఎల్. వినయ్, ఏలూరు శ్రీనివాస్, కె. వెంకటస్వామి, పి. స్వామి, ఎస్. అనిల్ కుమార్ భాగస్వాములైనారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, డీజీఎం పర్సనల్ అశోక్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, టీం మేనేజర్ కార్తిక్, డబ్ల్యూపిఎస్ అండ్ జీఏ గౌరవ కార్యదర్శి, శాంతిఖని గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, ఏఐటీయూసీ జీఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.





ఉప ముఖ్యమంత్రికి మెమోరాండం అందిస్తున్న ఉట్నూర్ గ్రామపంచాయతి సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్

# ఉప ముఖ్యమంత్రి ని కలిసిన ఉట్నూర్ సర్పంచ్

**ఉట్నూర్, జనవరి 22,ప్రభాతవార్త :**

పట్టణంలోని కే బి కాంప్లెక్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి మెమోరాండం అందించిన్న ఉట్నూర్ గ్రామపంచాయతి సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.




కమ్మర్గాంలో గ్రామసభలో అభివృద్ధిపై చర్చ

# గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**పెంచికల్ పేట్, జనవరి 22, ప్రభాతవార్త :**

మండలంలోని కమ్మర్గాం, ఎల్లూర్ గ్రామ పంచాయతీలలో గురువారం సర్పంచులు కొండ్ర సులోచన భాస్కర్, చప్పిడి రవీందర్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు తమ వార్డుల్లోని సమస్యలను ప్రస్తావించారు. వాటిని సానుకూలంగా విన్న సర్పంచులు పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా మొదలగు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం సభ్యులు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

**- ఎన్పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**

**ఆసిఫాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ సిఈ (ఆపరేషన్ 1) అశోక్ తో కలిసి కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు జిల్లాలో రూ. 13.95 కోట్లతో అదనంగా 5 విద్యుత్ ఉపకేంద్రాలతో పాటు సూపరింటెండెంట్ ఇంజనీరింగ్ కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, జనసంచార ప్రాంతాలలో గల ట్రాన్స్ఫార్మర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ ప్రమాదాల నివారణ దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఎస్ ఈ (ఆపరేషన్) ఉత్తం జాడే, మంచిర్యాల జిల్లా విద్యుత్ ఎస్ ఈ (ఆపరేషన్) బి.రాజన్న, డిఈఈలు, ఎస్ఏఓలు, ఏడిఈలు, ఏఈలు, ఏఏఓలు పాల్గొన్నారు.

